
మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్..



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**శ్రీరంగాపురం,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబలాపురం గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పామాయిల్ సాగును పరిశీలించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్‌ఫామ్ తోటల విస్తీర్ణ పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 818మంది రైతులకు సంబందించిన 2839 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం జరిగింది. ఫైలెట్ ప్రాజెక్టులో భాగంగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో నాటు బడిన ఆయిల్ పామ్ తొటలు 3వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న క్ర మంలో పరపరాగ ఫలదీకరణ విల్సును తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా బుధవారం మండ లంలోని కంబలాపురం గ్రామంలో రైతు ఆనంద్ రెడ్డి యొక్క తోటలో ఆయిల్ ఫామ్ మగ పుష్పా లపై జిల్లా కలెక్టర్ చేతులమీదుగా విడిచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎద్దు ల మంజులరాజవర్ధన్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు గౌడ నాయక్, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి కు.సురేష్, ఫ్రీయూనిక్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రామ్మోహన్ రావు, ఉద్యాన అధికారులు ఆర్.కృష్ణయ్య, ఎస్.మురళి, ఆయిల్ ఫామ్ ఏరియా మేనేజర్ సుమంత్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ జిల్లా సమన్వయ అధికారులు, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ధరణి పోర్టల్ దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ జి.రవినాయక్**




ధరణి పోర్టల్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

**గండీడ్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండలాలలో సమస్యల పరిష్కారం నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ చెప్పారు. బుధవారం ఆయన గండీడ్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పోర్టల్‌ను తనిఖీ చేశారు. ధరణి పోర్టల్ ద్వారా బుధవారం వచ్చిన దరఖాస్తులు, అదేవిధంగా ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తులపై ధరణి ఆపరేటర్ అలాగే తహసిల్దార్ జ్యోతితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ధరణి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న ఒక లబ్దిదారుతో జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి భూమి క్రయవిక్రయాలు, దరఖాస్తు చేసుకున్న రోజు, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారం నిమిత్తం మండల కార్యాలయాలకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని,ముఖ్యంగా ధరణిలో ఉన్న సమస్యలన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ మండల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివిధ గదులను, రికార్డులను పరిశీలించారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి గదులు, రికార్డు రూమ్‌ను, రికార్డులను తనిఖీ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, కార్యాలయ ఆవరణలు కూడా శుభ్రంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. తహసిల్దార్ జ్యోతి, ఎంపిడిఓ రూపేందర్, తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



ధరణి పోర్టల్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

## ఎలక్షన్ మోడ్..!



అధికార, విపక్షాలన్నీ ఎలక్షన్ మోడ్‌లోకి వెళ్లాయి. ప్రధాన పార్టీలన్నీ వారి వారి ఎజెండాతో ఇప్పటికే ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రధాన ప్రతిపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు యాత్రలు చేస్తూ ప్రజల మన్ననలు పొందేందుకు రంగంలోకి దిగగా, క్షఅధికార పార్టీ నేతలు మాత్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష అంటూ ముందుకు సాగుతు న్నారు. మార్చి, ఏప్రిల్ లోనే ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ప్రచారం ఊపందుకోవడంతో ప్రధాన పార్టీలన్నీ ఆ దిశగా కార్యాచరణ మొదలు పెట్టాయి. దీంతో గ్రామాలు, పట్టణాల్లో ఎన్నికల వేడి మొదలైంది.



- యాత్రతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి..
- ప్రజా గోస- బీజేపీ భరోసా పేరుతో కమలం నేతలు
- అభివృద్ధి, సంక్షేమ ఎజెండాతో అధికార పార్టీ..
- పాలమూరు జిల్లాపై ప్రధాన పార్టీల ఫోకస్
- ముందస్తు ఊహాగానాలతో పెరుగుతున్న ఎన్నికల వేడి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:**పాలమూరుపై ప్రధాన పార్టీలన్నీ గురి పెట్టాయి. ఇప్పటికే అన్ని పార్టీల యాత్రలు ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం మీదుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా భరోసా యాత్రతో మొదలై, రాహుల గాంధీ జోడో యాత్ర నుంచి, మళ్లీ పల్లెలు, పట్టణాల్లో యాత్రలను స్థానిక నేతలు కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రతిపక్షాలు ప్రజల్లోకి వెళ్తున్నాయి. అధికార పార్టీ మాత్రం పథకాలు, చాలా దీమాగా జిల్లాలో పెరిగిన పర్యటనలు, యాత్రలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్య నేతల పర్యటనలు పెరిగాయి. డిసెంబర్ 4న సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జరిగిన బహిరంగ సభలో రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై పలు రాజకీయ విషయాలపై చర్చించారు. బండి సంజయ్ సైతం తన పాదయాత్రలో భాగంగా పాలమూరులో జరిగిన సభల్లో అధికార పార్టీపై విరుచుకుపడ్డారు. కుటుంబ పాలన సాగిస్తున్న అవినీతి ప్రభుత్వంపై సమరశంఖం పూరిస్తామని తేల్చి చెప్పారు. కొల్లాపూర్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్ చేపట్టిన పాదయాత్ర ముగింపు సభకు సైతం బండి సంజన్ హాజరై బీఆర్‌ఎస్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ యువ అధినేత రాహుల్ గాంధీ జోడో యాత్రతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం వచ్చిందని చెప్పొచ్చు. తదనంతరం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాత్ హాత్ సే జోడో యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా రూట్‌మ్యాప్ ఏర్పాటు చేసుకుని ముందుకు సాగుతున్నారు. ఇటీవల బిజినేపల్లిలో జరిగిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో అధికారి పార్టీపై నిప్పులు చెరిగారు. రానున్నది కాంగ్రెస్ పాలన అని, సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ కుటుంబ దోచుకుతింటుంన్నదని దుయ్యబట్టారు. గత నెలలో మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ చుగ్ మాట్లాడుతూ కేసీఆర్‌ది కుటుంబ, అవి నీతి పాలన అని రాష్ట్రాన్ని దోచుకుని మళ్లీ దేశాన్ని సైతం దోచుకునేందుకు బీఆర్‌ఎస్ పెట్టారని విమర్శించారు. ఇలా ఎవరికి వారు ఏ మాత్రం తగ్గకుండా ఇప్పటి నుంచే ఎన్నికల ప్రణాళికతో దూసుకుపోతున్నారు.

**అందరి టార్గెట్ 14 ..** అధికార పార్టీతోపాటు ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎక్కడ మాట్లాడినా, ఏ సమావేశం ఏర్పాటు చేసినా ఉమ్మడి మహబూబ్‌నగర్‌ను టార్గెట్ చేసి ప్రసంగాలు కొనసాగిస్తున్నారు. 14 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ జెండా ఎగురవేస్తామని చెబుతూ వస్తున్నా రు. చాలా సందర్భాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రేవంత్‌రెడ్డి 14స్థానాలు శాసన సభ, 2 పార్లమెంట్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పుకుంటూ వస్తున్నారు. ఇదిలా ఉండగా వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ పెట్టి ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర చేసిన పార్టీ అధ్యక్షురాలు షర్మిల సైతం పాలమూరు అన్ని స్థానాల్లో విజయం సాధించేలా ముందుకు సాగుతామని, వైఎస్‌కు పాలమూరు అంటే చాలా ఇష్టం అంటూ చెబుతూ ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకునేలా తన ప్రసంగాలను చేశారు. షర్మిల యాత్రతో బూస్టింగ్ రావడంతో గత నెలలో ఉమ్మడి పాలమూరు జిల్లా వైఎస్‌ఆర్‌తెలంగాణ పార్టీ సమావేశాన్ని భూత్పూర్‌లో ఏర్పాటు చేసి రాష్ట్ర సమన్వయ కర్తలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని పార్టీ జిల్లా అధ్యక్షుడు మండడి సరోజ్ రెడ్డి చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్ రెడ్డి ఉత్సాహంగా కార్యక్రమాల్లో ఉంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. పాలమూరుపై పట్టు సాధిస్తే తెలంగాణపై పట్టు వస్తుందని భావించి ఏకంగా మోడీ, అమిత్‌షాలనే ఎన్నికల బరిలో దించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఇటీవల జరిగిన సర్వేల ద్వానా తెలస్తున్నది. పాలమూరు నుంచి ఎవరు బరిలో నిలిచినా గెలుపే లక్ష్యంగా పని చేస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి చెబుతున్నారు.

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో అధికార పార్టీ బిజీ..** ప్రతిపక్షాలు అధికార పక్షంపై విరుచుకుపడుతూ,ఆరోపణలు చేస్తూ యాత్రలు చేస్తుంటే అధికార పార్టీ నేతలు మాత్రం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను - మిగతా2లో..

## తండాలను జీపీలను మార్చిన ఘనత మాదే..

- సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో ముందుకెళ్దాం
- పేద గిరిజన సామూహిక వివాహాలను ఏర్పాటు చేద్దాం
- సేవాలాల్ గుడిని మరింత అభివృద్ధి చేస్తాం
- ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్‌లో భారీ ఊరేగింపు




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సేవాలాల్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సంత్ సేవాలాల్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



సంత్ సేవాలాల్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధం గా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సేవాలాల్ స్ఫూర్తితో పేదలకు సేవ చేయడానికి ఎప్పుడూ ముందుంటానని, వచ్చే ఏడాది నుంచి సా మూహిక వివాహాలు నిర్వహిద్దామని, అందుకు తన పూర్తి సహకా రం అందిస్తానని ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతీ కాలనీ, అయ్యప్పకొండ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సేవాలాల్ మహరాజ్ గుడిలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద సామూహిక వివాహాలు చేయడానికి వీలుగా పెద్ద హాల్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. సకల వసతులతో హాల్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డీడీని ఆదేశించారు. భవిష్యత్తులో సేవాలాల్ ఆలయంవద్ద సామూహిక వివాహాలు జరిపేందుకు అద్భుతంగా హాల్ నిర్మించి, 20,30 కుటుంబాలకు ఒకేసారి భోజన సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన విద్యార్థుల వసతి గృహాన్ని మహబూబ్‌నగర్ స్టేడియం సమీపంలోనే ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేశామన్నారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటు చేశామన్నారు. రూ.1.50కోట్లతో గిరిజన భవన్ నిర్మిస్తున్నామన్నారు. గిరిజనులకు మొదటి నుంచి అండగా నిలిచింది ఎవరో గుర్తించాలని, రిజర్వేషన్ల విషయంలోనూ సానుకూలంగా ఉన్నది ఎవరో సర్కార్‌కు అండగా నిలబడాలని కోరా రు. జిల్లాలో దాదాపు రూ.25కోట్లతో సేవాలాల్ ఆలయం, కమ్యూ నిటీ హాల్ ఇతర నిర్మాణ పనులు చేస్తున్నట్లు వివరించారు. అంతకముందు జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ ఊరేగింపులో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ ఆలయ కమిటీ చైర్మన్ చంద్రానాయక్, ప్రధాన కార్యదర్శి దేవుజానాయక్,గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు రాజూనాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, గ్రూప్ 1 అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఛత్రూనాయక్, నాయకులు మోతీలాల్,అతీరాంనాయక్, గోర్ధన్ నాయక్, రవి రాథోడ్, రామకృష్ణ, రంగ, రాములు నాయక్, ఆనందర్‌నాయక్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో మైనార్టీలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గత నెలలో నిర్ణయించిన ఈద్గా, వక్ఫ్ ఈ రహమానియా, జామీయా మజీద్,జహంగీర్ పీర్ ఐటీఐ,వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీలతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. కమిటీ ప్రతిపాదనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి మహబూబ్‌నగర్ నవోదయ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ధనలక్ష్మి కాలనీకి చెందిన ఆనంద్ ముదిరాజ్‌ను మంత్రి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

**లంబాడీల ఆరాధ్య దైవం.. సంత్‌సేవాలాల్‌కు ఘన నివాళి**

**- బాలానగర్, రాజాపూర్‌లో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బాలానగర్,రాజాపూర్ మండల కేంద్రాల్లో నిర్వహించిన సేవాలాల్ 284వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లంబాడీలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ హయాంలో తండాలను పం చాయతీలుగా మార్చడంతో నేడు అభివృద్ధి బాటలో పయని స్తున్నాయన్నారు. తండాల్లో రాజ్యాధికారం రావడంతో వారి అవస రాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రగతి పథంలో నడు స్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే తండాలను గుర్తించినట్లు గుర్తుచేశారు.

**తెలంగాణ వచ్చాకే తండాలకు మహర్దశ..**

ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ ఏర్పాటుకు ముందే తండావాసుల ఇబ్బందులను గుర్తించి కల్యాణలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారని, స్వరాష్ట్రంలో తండాలకు మహర్దశ చేకూరిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మండలం పెద్దతండాలో సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గిరిజనులకు రాజ్యాధికారం దక్కాలని తండాలను పంచాయతీ చేయాలని ఏండ్లుగా ఉన్న డిమాండ్‌ను నెరవేర్చినట్లు గుర్తు చేశారు. ప్రతి తండాకు బీటీ రోడ్డు ఉండాలను భూత్పూర్ మండలంలో రూ.12కోట్లతోని పనులు మొదలుపెట్టినట్ల తెలిపారు. అలాగే నియోజకవర్గం మొత్తానికి రూ.30కోట్ల ప్రతిపాదనలను పంపినట్లు తెలిపారు. అనంతరం హస్నాపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన భారతమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆల పరామర్శించారు. అదేవిధంగా ఈ నెల 20న భూత్పూర్ మండలం కొత్త మొల్గర వద్ద జరిగే బీఆర్ఎస్ మండల ఆత్మీయ సభ స్థలాన్ని ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్, నాయకులు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ భవిత్తు మీ చేతుల్లోనే ఉంది..

**సమాజంలో ఉన్నత స్థానంలో ఉండాలన్న లక్ష్యంతో,పట్టుదలతో కృషి చేయాలి**

**గ్రూప్ పోటీ పరీక్షల అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ పిలుపు**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** గ్రూప్ పోటీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు సమాజంలో ఒక ఉన్నత స్థానాన్ని సంపాదించాలన్న కసి,పట్టుదలతో చదివి దానిని సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. బుధవారం జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో గ్రూప్ 2,3,4 అభ్యర్థులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన 3 నెలల స్పెషల్ ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ శాఖల ద్వారా పేద అభ్యర్థుల కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 2015 నుండి ఇప్పటివరకు వివిధ రకాల ఉచిత కోచింగ్ శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కోచింగ్ కేంద్రాలకు పేద, మధ్య తరగతి విద్యార్థులు మాత్రమే వస్తారని, అయినప్పటికి ప్రైవేట్ కోచింగ్ సంస్థలతో పోలిస్తే ప్రభుత్వ కోచింగ్ కేంద్రాలు ఎంతో నాణ్యతతో, మెరుగైన ఫ్యాకల్టీతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కాలంలో అభివృద్ధి చెందిన సాంకేతిక విజ్ఞానాన్ని జోడించి అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా కోచింగ్ కేంద్రాలకు రావడం వల్ల అభ్యర్థులు ఏమి చదవాలో? ఏమి చదవకూడదో తెలుసుకుంటారని అన్నారు. అందుబాటులో ఉన్న మెటీరియల్‌ను సరిగా చదివితే సరిపోతుందని, మనల్ని మనం అంచనా వేసుకుని ఎలాంటి జాబు సంపాదించేందుకు అవకాశాలున్నాయో దృష్టి సారించాలని అప్పుడే సక్సెస్ రేటు ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. కోచింగ్ కేంద్రం వల్ల ఏది ముఖ్యమో ఏది కాదో కూడా తెలుస్తుందని, అందువల్ల వివిధ పోటీల పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు కష్టపడి చదివి మంచి స్థానాన్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకుగాను ఎక్కువగా ప్రాక్టీస్ టెస్టులు చేయించాలని స్టడీ సర్కిల్ వారు కూడా వారానికి ఒకరోజు మోడల్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. తరగతిలో బోధిస్తున్న అంశాలపై అభ్యర్థులు ఎక్కువగా దృష్టి సారించాలని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో వారి భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి...

**- పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితానికి ఓ మైలురాయి...**

**- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలంటే స్వయం ప్రణాళిక పాఠ్యాంశ పునశ్చర్ణతో పాటు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం తేలికని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుఖ జీవన్‌రెడ్డి గార్డెన్‌లో జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల వసతిగృహాల 893 మంది పదో తరగతి విద్యార్థులకు జిల్లా వెనుకబడిన తరగతుల, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శ్రాఖల ఆధ్వర్యంలో రానున్న 10వ తరగతి పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే అంశంపై ప్రేరణ తరగతులు, భవిష్యత్తు మార్గదర్శక తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ హజరై జ్యోతిబాపూలే, అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రేరణ తరగతులు ప్రారంభించారు. విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు కేవలం 41 రోజల సమయం మాత్రమే మిగిలి ఉందని, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలంటే స్వీయ ప్రణాళికతో పాటు పాఠ్యాంశ పునశ్చరణ కీలకమని కలెక్టర్ సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో పరీక్ష రాసి పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించి సత్తా చాటిన విద్యార్థులకు సాంఘీక సంక్షేమ శాఖ నుంచి గోల్డ్ మెడల్‌తో పాటు జిల్లా కలెక్టర్‌ను తాను కూడా విద్యార్థులకు ఏదో ఒక మంచి ప్రదేశానికి విహార యాత్రకు వెళ్లి గడిపేలా అవకాశం కల్పిస్తానన్నారు. వసతి గృహాల్లో 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. విద్య జీవితానికి అత్యంత కీలకమని, మహనీయులు అంబేద్కర్, పూలే ఆశయాలకనుగుణంగా విద్యార్థులు ముందుగా తమ లక్ష్య సాధణకు మార్గదర్శకులైన మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. 10వ తరగతి ప్రతి విద్యార్థి జీవితానికి ఓ మేలు రాయి లాంటిదని కలెక్టర్ పేర్కొన్నారు. కష్టపడితేనే మనం అనుకున్న బంగారు భవిష్యత్తు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతల సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రామ్‌లాల్, బీసీ సహాయ సంక్షేమ అధికారి శ్రీధర్, ఎస్సీ సహాయ సంక్షేమ అధికారి సుదర్శన్, బీసీ, ఎస్సీ వసతి గృహాల వార్డెన్‌లు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



మహాపడిపూజ జ్యోతిర్లింగాల పడిని వెలిగిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**కెటిదొడ్డి,ఫిబ్రవరి15 ప్రభాతవార్త:**గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల కేంద్రంలో శివాలయంలో మహాశివ మహాపడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని మహా శివస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొంది తమ మొక్కులను చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహాపడిపూజ జ్యోతిర్లింగాల పడిని ఎమ్మెల్యే వెలిగించారు. శివస్వాములకు ఎమ్మెల్యే స్వయంగా బిక్ష వడ్డించారు. ఎమ్మెల్యేను శివస్వాములు శాలువాతో సన్మానించి శివపార్వతుల చిత్రపటాన్ని, జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికి ముందుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన మాఘమాసం నుండి శివస్వాముల దీక్షలను ఎంతో కఠినంగా నియమ నిబంధనలతో 41రోజులు భక్తి శ్రద్ధలతో పరమశివుడిని స్వామి మాలధారణతో ప్రతి ఒక్కరిలో నూతన ఉత్తేజం, పవిత్రత వెల్లివిరుస్తుందన్నారు. శివుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వరాలతో, నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని, రైతులకు రెండు పంటలకు పాడి పరిశ్రమలో అభివృద్ధి చెందాలని అన్ని వర్గాల ప్రజలు దినదినాభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, జడ్పీటిసి రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, ఎంపిటిసి భీమన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, యుగంధర్‌గౌడ్, నారాయణ, హెచ్ వీరేష్, డి. వీరేష్, చంద్రశేఖర్‌రెడ్డి, శివస్వాములు, భక్తులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం



**వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని జవహర్ లాల్ బాలల వేధిక రాష్ట్ర కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చల్లా అశ్లేషా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. వెల్దండ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని అశ్లేషారెడ్డి ప్రారంభించి ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు అధికారం కోసం చేపడుతున్న అక్రమాలను, మోసాల గురించి ప్రజలకు వివరించారు. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, పార్టీ నిరంతరం ప్రజల కోసం పాటు పడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శేఖర్, పర్వత్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, హామీద్, ఎర్ర శ్రీను, కొండలుయాదవ్, రషీద్, గోపాల్‌నాయక్, రమేష్,నిరంజన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఇంజనీయర్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపాలిటిలోని 6వ,7వ వార్డుల్లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను నాగర్‌కర్నూల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ విజయ భాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి హరిజన వాడలో చేపడుతున్న సీసీ రోడ్లను పరిశీలించి నాణ్యతలో ఎక్కడ రాజీపడకుండా సీసీ రోడ్లు వేయాలని ఏఈ శివకృష్ణ, కాంట్రాక్టర్ సత్యేందర్‌రెడ్డికి వివరించారు. అలాగే రోడ్డుపై పచ్చిగా ఉన్న సమయంలో ప్రజలు ఎవ్వరు కూడా రోడ్డుపై తిరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు మబ్బు సాయన్న, రమణారెడ్డి, రవి, ప్రశాంత్, మున్సిపాలిటి ఏఈ శివకుమార్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో రికార్డులు పరిశీలించిన ఎంఈఓ



**మూసపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మూసపేట మండల పరిధిలోని తుంకల్‌పూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎఫ్ఎల్ఎన్ (తొలిమెట్టు) ప్రోగ్రాంలో భాగంగా మండల విద్యాశాఖాధికారి రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి వివిధ రకాల రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థులచే పాఠాలు చదివించారు. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం,గణితం విషయాలపై (సబ్జెక్టు)పై సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణ్‌గౌడ్, ఎస్ఎంసి ఛైర్మన్ రాములు, ఉపాధ్యాయులు, కుర్మయ్యలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష రావు..



**వీపనగండ్ల,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు మెంబర్ గడ్డమీది ఎల్లయ్య కుమారుడు అశోక్ ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ అయ్యి చికిత్స పొందుతున్న వారిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష రావు పరామర్శించి వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీది కురుమయ్య ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు. వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ నుంచి ఇరువురికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట చేసినప్పుడు అడుగుధాన్యం చాట కూలీలు తీసుకోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతుంది...



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** వనపర్తి వ్యవసాయ మార్కెట్ చిట్యాల దగ్గర రైతులు పండించిన ధాన్యాన్ని కాంటా చేసినప్పుడు అడుగు దాన్యం చాట కూలీళ్లు తీసుకోవడం వలన రైతులకు నష్టం కలుగుతుందనే ఉద్దేశంతో అడుగు ధాన్యాన్ని చాట కూలీలు తీసుకోకుండా డబ్బులు తీసుకునే విధంగా ఏర్పాటు చేయాలని వ్యవసాయ మార్కెట్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఛాంబర్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షతన చాట కూలీలతో మార్కెట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఓ వైస్ చైర్మెన్ సోలీపూర్ బాలీశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు గందం పరంజ్యోతి, శివశంకర్, నందు సంబు శ్రీను, శంకరమ్మ, పసుల బాలకిష్టి, మార్కెట్ సెక్రటరీ లక్ష్మయ్య గౌడ్ లు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ వాసును సన్మానించిన యూత్ సభ్యులు..



**శ్రీరంగాపురం,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఇటీవల రేవల్లి పోలీస్ స్టేషన్ నుండి శ్రీరంగాపురం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన కానిస్టేబుల్ వాసు ని పోలీస్ స్టేషన్ లో బుధవారం మండల యూత్ సభ్యులు స్థానిక ఎస్ఐ కే.టి.మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు వసంతపురం రాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసు పాత్ర ఎంతో కీలమని శాంతిభద్రల పరిరక్షణలో సంఘవిద్రోహ శక్తులను అణిచివేయడంలో పోలీసులు చేస్తున్న కృషి గొప్పదని అన్నారు. శాంతిభద్రతలను సంరక్షిస్తూ ప్రజల జీవితాలకు ఆస్తులకు రక్షణ కల్పిస్తూ నేరాలు, విధ్వంసాలు జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ అని మండల ప్రజలతో పోలీసులు వాళ్లలో ఒకరై పని చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రవి. రాఘవేంద్ర, గంగాధర్, శివ, సాయి నందన్, రాజేష్, గణేష్ పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి..



**వనపర్తి రూరల్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చిట్యాల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు డా.కరుణశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా డా.కరుణశ్రీ మాట్లాడుతూ చిట్యాల గ్రామంలో 7వ తేదీ నుండి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. 15వ తేదీ వరకు చిట్యాలలో 1007 కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో 176 మందికి కళ్లద్దాలు అందజేసినట్లు తెలిపారు. 183మందికి కంటి అద్దాలు ఇవ్వవలసి ఉం దని తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు చిట్యాలలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తామని గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎమ్ కమలాదేవి, విజయలక్ష్మి, ఆప్తమాలిస్టు శిరీష, డేటా ఎంట్రీ ఆపరేట ర్ జగన్ నాయక్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**వెల్దండ,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపీడీ ఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 11 గంట లకు ఎంపీపీ విజయజైపాల్‌నాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావే శాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మోహన్‌లాల్ తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి ఆయా శాఖల అధికారులు విధిగా తమ ప్రగతి నివేధికలతో, ప్రజా ప్రతి నిధులు హాజరు కావాలన్నారు.

# కలియుగంలో జన్మించిన కారణజన్ముడు సేవాలాల్ మహారాజ్..

- సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేద్దాం...
- ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు

**వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**కలియుగంలో జన్మించిన కారణజన్ముడు సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ దేశికి నేత గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో బుధవారం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో గిరిజనులు పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ ర్యాలీని నిర్వహించారు. గిరిజన భవన్‌లో సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా గుర్తించిందని,సీఎం కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులు ఆర్థికంగా, సామాజిక, రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశంతో 6శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిందన్నారు. గిరిజన సమగ్రాభివృద్ధికి రూ.13.500వేల



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కోట్లను బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం, తాండలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి తాండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద అనేక కార్యక్రమాలు చేపట్టి సేవాలాల్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం వచ్చిన ప్రముఖులకు, భక్తులకు నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, డాక్టర్ శివరాం, రేక్యానాయక్, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, జెడ్పీటీసీ విజితారెడ్డి, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతులనాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు శంకర్‌నాయక్, నాయకులు భాస్కర్‌రావు, పూల్‌సింగ్, దేశ్యనాయక్, లక్ష్మణ్‌నాయక్, హరికిషన్‌నాయక్, నాగులునాయక్, కాదూరం, రవినాయక్, జంగయ్యయాదవ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**కోయిల్‌కొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండలంలోని పలుగు తండాలో గ్రామ సర్పంచ్ హీరాలాల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో బుధవారం సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలలో పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లక్ష్మి కాంతారావు రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలలో ప్రతి ఒక్క గిరిజనులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో తండా గిరిజనులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండలో...** మండల కేంద్రమైన కోయి ల్‌కొండలో బుధవారం గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవా లాల్ మహరాజ్ జయంతి వేడుకలను కన్నుల పండుగలా నిర్వహించారు. మండల గిరిజన లోకం మండల కేంద్రానికి భారీగా తరలివచ్చి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బాజా భజంత్రీలతో గిరిజన సాంప్రదాయమైన నృత్యాలతో స్వామి వివేకానంద చౌరస్తాకు చేరుకుని మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. ఈ వేడుకలలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు బి. కృష్ణ, మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భీంరెడ్డి, మండల సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్ తదితర నేతలు ఈ వేడుకల్లో పాల్గొని గిరిజనులతో కలిసి సాంప్రదాయ నృత్యాలు చేస్తూ మైమరిపించారు. సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు వాసు నాయక్, వెంకట్‌నాయక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. సంతు సేవాలాల్ మహారాజ్ హోమాలను నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో వారి కులదైవమైన సేవాలాల్ మహారాజ్‌ను కొలిచారు. అదేవిధంగా సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలలో పాల్గొనడానికి వచ్చిన వందలాది మంది గిరిజన లోకానికి దేవ్‌రామ్‌నాయక్ అన్నదానం చేశారు. మండలంలోని కేశ్వాపూర్ గ్రామ పంచాయతీలోని ఇసుకబాయ్ తండాకు చెందిన దేవ్‌రామ్‌నాయక్ తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానం చేసిన దేవ్‌రామ్‌నాయక్‌ను గిరిజనులతో పాటు మండల ప్రజాప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో గేమ్యానాయక్, ఎంపిటిసి వర్షనాయక్, ఎల్ఐసి కృష్ణానాయక్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



పలుగు తండాలో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పలుగు తండాలో ఘనంగా సంతు సేవాలాల్ మహరాజ్ వేడుకలు



సంతుసేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

### గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

మండల గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కోయిల్‌కొండలో బుధవారం మండల గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు రఘునాథ్ నాయక్ అధ్యక్షతన కార్యక్రమం ఘనంగా సాగింది. గిరిజనుల కులదైవమైన సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజన సాంప్రదాయమైన ఆటలను ఆడుతూ, ముత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మహెందర్ నాయక్, రవినాయక్, రాముసాయక్, కానుగుబండ తండా, సర్పంచ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శివస్వాముల బిక్ష కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్

**శివుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి:ఛైర్మన్ కేశవ్**



శివస్వాములతో మున్సిపల్ ఛైర్మన్



శివస్వాములకు బిక్ష వడ్డిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్

**గద్వాల టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని అంబాభవాని దేవస్థానంలో ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో శివస్వాములకు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం శివస్వాములకు ఛైర్మన్ కేశవ్ చేతుల మీదుగా బిక్ష వడ్డించడం జరిగింది. అనంతరం బిక్ష చేశారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణ ప్రజలందరికి సకల శుభాలు కలగాలని ప్రతి ఒక్కరికి మహాశివుడి అనుగ్రహం శివస్వాముల ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఛైర్మన్ కేశవ్‌కు గురుస్వాములు కమ్మరి రాము, లక్ష్మీనారాయణ పూలమాల,స్వామివారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బిఎస్ ఆనంద్ కుటుంబ సభ్యులందరిని శివస్వాములు అభినందించారు. కార్యక్రమంలో బిఎస్ రవి, కౌన్సిలర్ ఎన్‌బి మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్‌రెడ్డి, పాండు, గోనెగండ్ల జగదీష్, వీరేష్, వడ్డెకృష్ణ, గాంధి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శివస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి:జూలూరి రమేష్‌బాబు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**వాసవీ, వనితా క్లబ్ రాయచూర్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో వాసవీయన్ కేసీజీయప్ విద్యాసంకల్ప జూలూరి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వనితాక్లబ్ ఉత్సాహాన్ని చూస్తుంటే ఈ యేడాది రాయిచూర్ వనితాక్లబ్ ఇంటర్నేషనల్‌లో మంచి గుర్తింపు సాధిస్తారని హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితోనే ముందుకు సాగుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. 108 డిస్ట్రిక్ట్ గవర్నర్ మెడిశెట్టి రామకృష్ణ నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి ఈ సంవత్సరం నూతన కార్యవర్గం వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్స్ కార్యక్రమాలన్ని నిర్వహించి వాసవీక్లబ్ సేవలను విస్తృతం చేయాలని సూచిస్తూ వాసవీక్లబ్ నిర్వహించే ప్రతి సమావేశంలో పాల్గొని ఇంటర్నేషనల్ మంచి గుర్తింపు తీసుకొని రావాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూలూరి రమేష్‌బాబు

నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు విద్య మాట్లాడుతూ ఈ సంవత్సరం అధ్యక్ష పదవి బాధ్యతలు నా ఇష్ట పూర్వకంగా స్వీకరిస్తున్నానని, ఈ సంవత్సరం వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్స్ అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి వాసవీక్లబ్ సేవలను ఇంకా విస్తృతం చేసి వాసవీ సేవలను ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరి జిపి.ప్రవీణ్‌కుమార్, ఇంటర్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కలిమిచెర్ల రమేష్, ప్రశాంత్, రాజు, బండి శ్రీనాథ్, రీజియన్ ఛైర్మన్ స్వాతి కొంపల్, సెక్రటరి స్వాతి, జోన్ ఛైర్మన్ అరుణ్‌జ్యోతి,వెంకటేష్,మణివికర్,నీలకంటి, వాసవీ వనితా క్యాన్ క్లబ్ సెక్రటరి పి.అను, ట్రెజరరి పి.విజయశ్రీ పలువురు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన బండలాగుడు పోటీలు..





**అయిజ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీ తిక్క వీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలు బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఇందులో మొదటి రోజు పాలపళ్ల విభాగానికి సంబంధించిన మొదటి జతను బింగిదొడ్డి మాజీ సర్పంచ్ దొడ్డప్ప ప్రారంభించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువా మెమెంటోతో సత్కరించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. గెలుపొందిన వారిలో మొదటి విజేత వీరమ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్ కొత్తూరు నంద్యాల జిల్లా రెండవ విజేత గొంది బజారి తలుగొట్ల, వెల్దుర్తి మండలం కర్నూలు జిల్లా మూడో విజేత బ్రహ్మణ్యంరెడ్డి, ఎస్కుత్తూర్ నంద్యాల జిల్లా నాలుగో విజేత అనుషారాణి, వంగూరు నంద్యాల జిల్లా ఐదవ విజేత నవనీత్‌రెడ్డి, గొర్లఖాన్‌దొడ్డి, గట్టు మండలం జోగులాంబ గద్వాల జిల్లా ఈ విజేతలకు బహుమతి దాతలు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, రైతుసంఘం నాయకులు మేకల నాగిరెడ్డి, పలువురు టిఆర్ఎస్ నాయకులు, దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ 10వ వార్డులో మైనార్టీకి చెందిన వ్యక్తి బషీర్ గుండెపోటుతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ ఎస్. బస్వరాజ్‌గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారివెంట బాదేపల్లి మార్కెట్ వైస్ ఛైర్మన్ నారాయణగౌడ్, గోప్లాపూర్ సత్యనారాయణ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోరింగ్ నర్సింలు, సింగి ల్‌విండో డైరెక్టర్ గడ్డం రాములు, డీలర్ నరసింహులు, టౌన్ ప్రెసి డెంట్ సురేష్‌గౌడ్, రాకేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, బ్రహ్మాచారి, గడ్డం శ్రీను,బలగల శ్రీను, ఆశన్న, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు బయోడి గ్రేడబుల్ ప్లాస్టిక్‌నే వినియోగించాలి...

**కల్వకుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**పట్టణ ప్రజలు బయోడగ్రేడబుల్ ప్లాస్టిక్ కవర్లనే వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఆశ్రిత్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ఆయన సమావేశంలో మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను పట్టణంలో పూర్తిగా నిషేధించామని, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్‌ను వాడాలని సూచించారు. ఇట్టి విషయంలో వ్యాపారస్తులు ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తే వారికి జరిమానా విధిస్తూ తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకొనబడుతుందని హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఆర్.నరేష్‌కు మంజూరైన రూ. 1, 50 లక్షలు, తలకొండపల్లి మండలం ఖానా పూర్, జంగారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన కుమార్ రూ.16వేలకు, బాలరాజుకు మంజూరైన రూ.24 వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి అంటే ఇంతకు ముందు ఎవ్వరికి తెలియదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సీఎం సహాయనిధి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొంత ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎలక్షన్ మోడ్..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

ప్రారంభిస్తూ నిత్యం ప్రజ ల్లో ఉంటున్నారు. ప్రతి రోజు ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికార పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే పనిలో ఉంటున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోపాటు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రధాన కార్యక్రమాలకు హాజరయ్యేలా చూసుకుంటున్నారు. గెలుపు ఓటములు ప్రజలు నిర్ణయిస్తారని తాము మాత్రం అభివృద్ధి సంక్షేమ, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుళ్తామంటున్నారు బీఆర్ఎస్ నేతలు. ఏదిఏమైనా ఉమ్మడిజిల్లాలో ఒక రకమైన రాజకీయ వేడి ఇప్పటికే రాజుకున్నది. అంతిమంగా ప్రజలే నేతల రాజకీయ భవిష్యత్తును తేల్చేది అన్నది నిజం. ప్రజాస్వామ్యంలో ఓటరుదే అత్యున్నతస్థానం. ఓటే వారి వజ్రాయుధం. ఎన్నికలప్పుడు కాకుండా ఎప్పటికీ ప్రజాసేవే లక్ష్యంగా ముందకుసాగే వారికి ప్రజల మన్ననలు ఎప్పటికీ ఉంటాయన్నది జగమెరిగిన సత్యం.

## జానంపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి

**శ్రీరంగాపురం,ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** అంధత్వ నివారణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో దశ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. మండల పరిధిలోని జానంపేట గ్రామంలో బుధవారం 159మంది కంటి పరీక్షలు చేయించుకోగా 22 మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయడం జరిగింది. 18మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాల కోసం రెఫర్, 20మందిలో క్యాటరాక్ట్ కేసులు గుర్తించడం జరిగిందని శ్రీరంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాముడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి పర్యవేక్షించిన గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం జానంపేట గ్రామంలో విజయవంతంగా నడుస్తుందని ఆశ వర్కర్లు, ఏఎంఎంలు ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని ఆయన అన్నారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, మండల నోడల్ అధికారులు కంటి వెలుగు శిబిరాలను సందర్శించి పర్యవేక్షిస్తున్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో గ్రామస్తులు అందరు తప్పకుండా పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నాగమణి, బీఆర్ఎస్‌నాయకులు పర్వతాలు,ఉపసర్పంచ్‌శివుడు,వార్డు సభ్యులు, డా.రాముడు, వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు లక్ష్మీకాంత్ రెడ్డి, భాగ్యలక్ష్మీ, అనురాధ, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ నూతన కార్యాలయంలో పూజలు



**వెల్దండ,ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇటీవల నిర్మించిన ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాన్ని బుధవారం చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తల్లిదండ్రులు సుభాషిణి, కృష్ణారెడ్డిలు గుమ్మడి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంచి పెట్టారు. పూజా కార్యక్రమంలో సన్నిహితులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

**వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరు చేయాలని కోరుతూ బుధవారం వెల్దండ మండల కేంద్రంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తిర్మన్‌దాసు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వినతి పత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే జర్నలిస్టు మిత్రులకు ఇండ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూం ఇండ్ల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, జర్నలిస్టు నాయకులు బచ్చు రామకృష్ణ, శేఖరాచారి, నాయకులు జైపాల్‌నాయక్, జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి



**నవాబ్‌పేట, ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త విజయ్‌కుమార్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఈయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రలో రంగినేని



హాత్ సే హాత్ పాదయాత్రలో పాల్గొన్న అభిలాషరావు, గిరిజనులు

**వీపనగండ్ల,ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభాపురం తాండాలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాషరావు హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించి తాండా వాసులకు కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ పలు సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గిరిజనులతో మాట్లాడుతు తాండాలో చాలా మందికి ఉపాధి లేక ఇప్పటికి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారని గొప్ప గొప్ప మాటలు చెప్పే కేసీఆర్ గిరిజనులకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ గిరిజనులందరికి పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఇప్పటికి ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. గిరిజనులందరికి హైదరాబాద్ లో బంజారా భవన్ కట్టిస్తానని చెప్పినోడు కనీసం ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసినోడు మళ్లీ గెలిపిస్తే మనం బ్రతకడం, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తాడని ఆయన మండిపడ్డారు. మళ్లీ మనందరం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటేనే మన భవిష్యత్తు బంగారులా ఉంటుందని అన్నారు. అనంతరం అభిలాషరావు కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్, పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై శ్రీహరిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కి నూతనంగా బదిలీపై వచ్చి బాద్యతలు ఎస్సై స్వీకరించిన శ్రీహరి ని బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని ఎస్సై శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు విజయ్ కుమార్,జిల్లా దివ్యాంగుల సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంజాయి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చెన్నయ్య, నరేందర్ గౌడ్, కృష్ణయ్య, గోవింద్ నాయక్, అజీమ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రతాప్ యూత్ కాంగ్రెస్ నాయకులు లింగస్వామి గౌస్, రవీందర్ గౌడ్, తిరుపతి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### పచ్చని మొక్కలతో ఆహ్లాద వాతావరణంలో

# నూతన కలెక్టరేట్ ప్రాంగణం ఉండాలి

**-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



కలెక్టరేట్ భవనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా నూతన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌లో చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనం చుట్టు పచ్చదనంతో ఆహ్లాదకరంగా కనిపించేలా పండ్లు, పూలు మరియు ఆహ్లాదకరంగా కనిపించే మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రారంభం నుంచి దారులకు ఇరువైపులా ఎక్కడ గ్యాప్ లేకుండా బ్రహ్మాండంగా మొక్కలు నాటాలన్నారు. జిల్లాకు కలెక్టరేట్ భవనం ఐకాన్‌గా నిలువాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బీ నర్సింగ్, ఆర్అండ్‌బీ ఈఈ భాస్కర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్‌రావు, ఈఈపీఆర్ దామోదర్‌రావు,ఆర్అండ్‌బీ డీఈరమాదేవి, ఇతర అధికారులు ఉన్నారు.

# మన ఊరు - మన బడి పనులను పూర్తి చేయాలి

**● నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ మను చౌదరి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మన ఊరు - మన బడి కార్యక్రమం క్రింద మొదటి విడతలో భాగంగా జిల్లాలో చేపడుతున్న పనులు వేగవంతం చేయాలని, మోడల్ స్కూల్ పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో మన ఊరు - మన బడి కార్యక్రమం క్రింద చేపడుతున్న పనులపై బుధవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల అధికారుల ఆధ్వర్యంలో చేపడుతున్న మన ఊరు - మన బడి పనులు పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేయాలని, చేపట్టిన పనుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచిం చారు. ఇప్పటి వరకు 40 మోడల్ స్కూళ్లకు గాను 6 పాఠశాలల పనులు పూర్తి కాగా మిగతా పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫర్నిచర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్ కోడ్ అనంతరం మోడల్ స్కూల్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన పను లపై ప్రత్యేక చర్యలు చేపడు తూ రానున్న 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు పూర్తైన పనులకు గాను రూ.10.40 కోట్లు బిల్లులు ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయగా, రూ.9.55 కోట్ల రూ॥లను విడు దల చేసినట్లు ఆయన తెలిపారు. రానున్న ఒకటి రెండు రోజుల్లో మిగిలిన ఒక కోటి రూపాయలను విడుదల చేస్తామని తెలిపారు. పనులను వెంటనే పూర్తి చేసి బిల్లలను సబ్మిట్ చేసిన వారికి నిధులు విడుదల అవుతాయన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ఈడబ్ల్యూ డీసీడీఈ ప్రతాప్, ఆర్అండ్‌బీ డీఈ కల్వకుర్తి నాగలక్ష్మి, ఆర్అండ్‌బీ డీఈ అచ్చంపేట జలందర్, సెక్టోరల్ అధికారి వెంకటయ్య,మండల విద్యాధికారులు, మండల ఇంజనీయర్లు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మనుచౌదరి

# బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్

**- కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**



సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ అని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ 284వ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి ఎస్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజరా సోదరులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ మానవాళికి దర్మ మార్గాన్ని అలవాటు చేసేందుకు సంత్ సేవాలాల్ మహారాజ్ ఎంతగానో శ్రమించారన్నారు. తనదైన శైలి బోధనలతో బంజారాల మనస్సు గెలుచుకొని వారిని భాషపరంగా ఏకతాటిపైకి తీసుకొచ్చి ధర్మమార్గంలో నడిచేలా చూశారన్నారు. ప్రకృతిని, వన్య జీవులను కాపాడుకుంటూ తల్లిదండ్రులు, మహిళలను గౌరవిస్తూ జీవించాలన్నది ఆయన ప్రవచనాల్లో అత్యంత కీలకమైందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ శంకర్‌నాయక్, కౌన్సిలర్ సైదులు గౌడ్,సింగిల్‌విండో డైరెక్టర్ రాము, ఎంఈఓ సర్దార్, ఆర్సీఓ, ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, బంజారా నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా మారిన గుబ్బడితండా రోడ్డు

**● పట్టించుకోని అధికారులు**



రోడ్డు పక్కన గుంత ఏర్పడి ప్రమాదభరితంగా మారిన దృశ్యం

**నవాబ్‌పేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** చౌడాపూర్ మండల కేంద్రంలోని గుబ్బడి తండా, హిర్లవాగు తండాకు వెళ్లే రోడ్డు వర్షాకాలంలో అకాల వర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అలాగే రోడ్డు పక్కన పెద్ద గుంత ఏర్పడింది. గుంత మూసివేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని తండావాసులు వాపోతున్నారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్‌కుమార్ పరిశీలించి ఎలాంటి ప్రమాదం జరగకముందే గుంతను పూడ్చి వేయాలని తండా సర్పంచ్‌ను, అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, సీనియర్ నాయకులు జరూపుల వెంకట్, తండా ప్రజలు ఉన్నారు.

# లంబాడీల ఆరాధ్యదైవం సంతు సేవాలాల్ 284వ జయంతి



సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న టీజేపీసీ నాయకులు

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** వనపర్తి ఇల్లా కేంద్రంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో టీజేపీసీ ఆధ్వర్యంలో గిరిజన దార్శనికుడు సంతు సేవాలాల్ 284వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ సంచార జీవితం గడిపే బంజారాలకు అద్భుత జీవన మార్గాలను బోధించి స్థిర నివాసం ఏర్పరుచుకునే విధంగా చేసి వారిలో చైతన్యాన్ని ఉద్దీపనం చేసి ఆధ్యాత్మిక చింతన ఎక్కువ పశు పోషణ లంబాడీల, ఇతర ప్రజల కోసం దేశంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ తనతోపాటు ఉన్న అందరికి జీవన సూత్రాలు నేర్పించుకునే వారు సన్ మార్గాలను వివరించేవారని ఆయన అన్నారు. ఆదర్శవంతమైన జీవన గడిపేందుకు అనేక తాండా లను స్థాపించారు. వ్యవసాయంపై అవగాహన మద్యపానం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించేవారని హింసకు వ్యతిరేకంగా ప్రచారం చేశా రని అన్నారు. హైదరాబాద్ కలరా వ్యాధి వ్యాపించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భంలో బంజారాలు నివసిస్తున్న ప్రాంతంలో ఎలాంటి కలరా వ్యాధి లేకపోవడంతో ఆశ్చర్యం వ్యక్తం చేసిన నిజాం ప్రభువు సేవాలాల్ ని పిలిపించి ఎక్కడ మేర మాకు పూజలు చేయించిన తరువాత హైదరాబాద్ మొత్తం కలరా నుండి దూరం అయిన సందర్భంలో సేవాలాల్ భక్తుడు అయిపోయాడని అన్నారు. నిజాం ప్రభువు నల్లమల్ల అడవుల్లో ఉన్న అమ్రాబాద్ మన్ననూర్ పీఠభూమి పైన కూడా కొంతకాలం సేవాలాల్ జీవించి అక్కడ మేలు జాతి ఆవులను పశు సంపదను అభివృద్ధి చేయడం వలన ఇప్పటికి అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాలలో ఎనలేని పశుసంపద ఉన్నది ప్రధాన కారణం సేవాలల్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి, కవిశ్రేష్టుడు వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహ శర్మ, కవి గాయకుడు విభూది ఈశ్వర్, కళాకారుడు నందిమల్ల దప్పు నాగరాజు, వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర నాయకుడు కొనింటి వెంకటేశ్వర్లు, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగనగళ్ల చిన్నా రాములు, బీఎస్పీ నాయకులు సులిగిరి వెంకటస్వామి,విశ్వబ్రహ్మ సంఘంనాయకుడు రమేష్‌చారి,యుటిఎఫ్ నాయకులు వెంకటేష్,సంఘనమోనివెంకటయ్య,పీఆర్‌టియునాయకుడు రంగస్వామి, బీజేపీ నాయకుడు దాసరాజు ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి నాయకులను అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలి

**ముఖ్యమంత్రి కొండగట్టు పర్యటనలో సెక్షన్ 151 దుర్వినియోగం: తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాష**



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాష

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కొండగట్టు యాత్ర తెలంగాణ జన సమితి నాయకులకు ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులకు సంఘటితంగా మారిందని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకులను ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఇప్పుడు మీ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఆయన గుట్టకుబోతుండు దేవుని దర్శించుకుంటాడు అంతా బాగనే ఉంటది ఆయన మేరకు గాని యువతను ప్రతిపక్ష నాయకులందరికి సెక్షన్ 151కింద అరెస్టు చేస్తున్నారని తెలంగాణ జన సమితి నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి ని, జిల్లా అధ్యక్షులు గంగారెడ్డి ఇద్దరిని అరెస్టు చేసి రాత్రికి రాత్రి అరెస్టు చేసి మెట్టుపల్లి పోలీస్ స్టేషన్ లో పెట్టారని అన్నారు. ఎంతగానో నేరస్తులైతే, దోపిడి చేసినోనైతే హత్య కాండను జరగబోతుందని చెప్పి అనుమానం కలిగితే పలాన వ్యక్తుల్ని అరెస్టు చేయకుండా మనం దాన్ని అవకాశం కల్పిస్తుందని ఒక నేరాన్ని రూపుమాపడానికి జరగకుండా నివారించడానికి ఉపయోగపతాయని అన్నారు. నేరగాళ్ల మీద వాడాల్సిన 151 శిక్షలు రాజకీయ నాయకుల మీద వాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇది సంఘటితంగా పోరాటం చేస్తామని భవిష్యత్తులో ఇటువంటి అరెస్టుల జరగకుండా ఉండాలని వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.బాలకృష్ణ, టౌన్ ప్రధాన కార్యదర్శి శాంతారామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మార్గంలో నడుద్దాం

**◆ బిజెపి నాయకుడు ఎన్.పి. వెంకటేష్**



సేవాలాల్ మహరాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** సమాజ శ్రేయస్సు కోరుకునే గురువులను స్మరించుకోవడం మన బాధ్యత అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎంపి వెంకటేష్ అన్నారు. శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ 284వ జయంతిని బుధవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కిష్ట్య నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అన్నారు. సమాజ శ్రేయస్సును కోరుకునే గురుపరంపరను కాపాడాలన్నారు. సంత్ సేవాలాల్ చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ శివనాయక్, అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, పాలమూరు టౌన్ ప్రెసిడెంట్ నారాయణ,పాలమూరు పార్లమెంట్ ఆర్గనైజ్ సెక్రెటరీ నాగరాజు,పాలమూరు అసెంబ్లీ ఆర్గనైజ్ సెక్రెటరీ మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జాభవాని గిరిజనుల ఆరాధ్యదైవం



తుల్జాభవాని పండగలో పాల్గొన్న బిజెపి జడ్చర్ల నియోజకవర్గ నాయకురాలు

**జడ్చర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోచమ్మగడ్డ తండాలో బుధవారం శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని పండగకు ముఖ్య అతిథిగా బిజెపి జడ్చర్ల నియోజకవర్గ నాయకురాలు ఆర్. బాలత్రిపుర సుందరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు తమ కులదైవాన్ని ఆరాదించినప్పుడే వారి కుటుంబంలో సుఖశాంతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ జ్యోతి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కె. మురళినాయక్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, జడ్చర్ల టౌన్ అధ్యక్షులు పిట్టల నరేష్, ఎస్సీ మోర్చా నగర అధ్యక్షులు జగదీష్, సంతోష్, రవి, రాజు, ఈశ్వర్,శేఖర్, రాము, శివ, చెన్న, బోసు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే



గిరిజన మహిళలతో ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


**నవాబ్‌పేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో లంబాడి జాతి ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు సంత్ సేవాలాల్‌కు నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలను గజమాలతో సన్మానించారు.

## సీఎం కేసీఆర్ క్రికెట్ కప్ టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఫిబ్రవరి 15నుండి 20వరకు సీఎం కేసీఆర్ టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా తయారు చేసిన ఎంబి వనపర్తి గ్రౌండ్ విద్యుత్ సబ్ స్టేషన్ వెనకాల మిషన్ కంపౌండ్‌లో టోర్నమెంట్ ను మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, ఎంబి ప్రాపర్టీ డైరెక్టర్ అనురాధ,చైర్మెన్ సుకన్య,జయనందం, కస్టోడియన్ జాన్సన్‌లు ప్రారంభించారు. ఆసక్తి గల యువకులు కేసీఆర్ కప్ టోర్నమెంట్‌ఆర్గనైజర్స్‌ని సంప్రదించి టోర్నమెంట్‌లో పాల్గొనాల్సిందిగా కోరారు.టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సునీల్ వాల్మీకి మిత్రబృందం 90322 30999, 8897389261 లను సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి, ఆర్గనైజింగ్ సభ్యులు శ్రావణ్, భాను, చాంద్ పాష, నరేందర్,గోపి,రాకేష్, జ్యోతిరెడ్డి, యాదగిరి, ప్రశాంత్, వంశీ, జాషువా, అరుణ్, ఉదయ్, ప్రణీత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ఆట సామాగ్రి పంపిణీ



**వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర, మర్రిగుంత తాండల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సహకారంతో అందజేసిన దుస్తులను బుధవారం శృతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్‌దాస్, పూరి రమేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి విద్యార్థినీ, విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానంలో చూడటమేఉప్పలట్రస్ట్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనునాయక్, ఇస్లావత్ విజేష్‌నాయక్, రాఘవేందర్, పాఠశాల చైర్మన్ నరేష్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ డా.బీ.ఆర్.అంబేద్కర్ సెక్రటేరియల్ ఏప్రిల్ 14న ప్రారంభం చేయాలి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** తెలంగాణ డా.బి.ఆర్.అంబేద్కర్ సెక్రటేరియల్ ఏప్రిల్ 14న ప్రారంభం చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనముఖ్యమంత్రి కేసీఆర్,రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికారులు మన భారతదేశ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతిసందర్భంగా తెలంగాణరాష్ట్ర నూతనసెక్రటేరియట్ డా.బి.ఆర్. అంబేద్కర్ పేరు నామకరణం చేసి ప్రారంభించాలని ఆయన కోరారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కొండపై ఉన్న సంత్ సేవాలాల్ మహరాజ్ దేవాలయం వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ 284 జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన సంత్ సేవాలాల్ మహరాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లంబాడా గిరిజన మహిళలు లంబాడా నృత్యంతో అలరించారు. కార్యక్రమంలో జిల్లాగిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, ఉద్యోగుల కార్యదర్శి చంద్రనాయక్, ఉపకార్యనిర్వహక సమాచార ఇంజనీర్ ఇస్రనాయక్ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా సంతు సద్గురు సేవాలాల్ జయంతి



**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ 284వ జయంతిని మండల గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ లంబాడా గిరిజనులలో చైతన్యం తేవడానికి సేవాలాల్ విశేషంగా కృషి చేశారని అన్నారు. గిరిజన తాండాలను గ్రామపంచాయితీలుగా మార్చి సీఎం కేసీఆర్ గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కృషి చేస్తున్నారని అన్నారు. తండాలలో సీసీ రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ గ్రామాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్నాయని ఆకాంక్షించారు. రాజకీయ, సామాజిక రంగాల్లో గిరిజనుల పాత్ర పెరగవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచులు పీనా నాయక్, రాజు నాయక్, నరేష్ నాయక్, గోపాల్ నాయక్, శ్రీను నాయక్, గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయకులు, హార్య నాయక్, రవి నాయక్, గోపాల్, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో పేకాటరాయుళ్ల అరెస్టు

**అయిజ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** అయిజ పట్టణంలోని కర్నూలు, రాయచూరు చౌరస్తా సమీపంలో ఓ గృహంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం పోలీసులు దాడులు నిర్వహించి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం వారి వద్దనుండి 34940 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని జూదం పేకాట ఎవరు ఆడవద్దని ప్రజలకు సూచించారు. పట్టుబడిన వారినికఠినంగాశిక్షిస్తామనిఎంతటి వారినైనాఉపేక్షించేదలేదని హెచ్చరించారు.

## గాంధీనగర్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన దళిత అభివృద్ధి సంఘం నాయకులు



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హరిజనవాడ స్కూలును సందర్శించి పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ను అడిగి తెలుసుకున్నారు. వంటగది నిర్మాణం, డైనింగ్ షెడ్డు నిర్మాణం పనులను పరిశీలన చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేవని టాయిలెట్స్ కొరత ఉందని, అదే విధంగా పాఠశాలలో 3పోస్టుల అవసరత ఉందని అంటెండర్, స్వీపర్ స్కావెంజర్ పోస్టులుఖాళీగా ఉన్నాయని ఇక్కడసమస్యను తక్షణమే స్పందించి పరిష్కరించాలని జీహెచ్ఎం మా దృష్టికి తీసుకురావడం జరిగిందని స్కూల్లో వాచ్‌మెన్ లేకపోవడంతో రాత్రి వేళల్లో యువకులు స్కూల్ పరిసరాలను ధ్వంసం చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షులు డి.రవిప్రసాద్, కోశాధికారి బంకలి ఆంజనేయులు మహారాజు, టీఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు మెంటెపల్లి రాములు, బీఎస్పీ నాయకులు బి.మోహన్ బాబు మహారాజు, ఏఈ సంతోష్ పాల్గొన్నారు.

## ఈవెంట్స్ షురూ..

- ఎస్సై, పోలీస్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభం
- 495మంది అభ్యర్థులు హాజరు



అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ యోగేష్ గౌతమ్, ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో బుధవారం నుంచి దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. 600మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 495 మాత్రమే హాజరయ్యారు. పురుష అభ్యర్థులకు నిర్వహించచిన పరీక్షల్లో 165 మంది ఈవెంట్స్ పూర్తి చేసి తర్వాత పరీక్షకు అర్హత సాధించారు. దేహదారుఢ్య పరీక్ష సాఫీగా సాగేందుకు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ యోగేష్ గౌతమ్, ఎస్పీ కే నరసింహ ప్రత్యేకంగా పర్యవేక్షించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం డీపీవో,సిబ్బంది ఇతర అధికారులు ఆయాఈవెంట్ల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. అభ్యర్థులకుఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.



ఈవెంట్స్‌లో తీరును పర్యవేక్షిస్తున్న ఎస్పీ నరసింహ

# వెంకటాయపల్లికి నెరవేరనున్న డబుల్‌బెడ్‌రూంల కళ

- డబుల్‌బెడ్‌రూంల నిర్మాణానికి రూ.3.27 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- ఎమ్మెల్యే ఆలకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు
- సొంత స్థలాలలో కట్టుకోవడానికి 20 ఇళ్ళ మంజూరుకు కూడ ఎమ్మెల్యే హామీ



వెంకటాయపల్లి గ్రామం

**దేవరకద్ర, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి డబుల్‌బెడ్‌రూంల కళ రానుంది. గ్రామానికి డబుల్‌బెడ్‌రూంల నిర్మాణాలకు ప్రభుత్వం రూ.3కోట్ల 27లక్షల 60వేల రూపాలయల నిధులను మంగళవారం మంజూరు చేసింది. ఈ మేరకు అట్టి నిధుల ప్రొసెడింగ్‌ను గ్రామానికి అందింది. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యమైంది. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. గ్రామానికి డబుల్‌బెడ్‌రూంలను మంజూరు చేయాలని గతంలో సర్పంచ్ సక్కరి అంజనేయులు అధ్వర్యంలో సమస్యను గ్రామస్థులు ఎమ్మెల్యే ఆల దృష్టికి తీసుకవచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గ్రామానికి డబుల్‌బెడ్‌రూంలను మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు. అట్టి హామి ప్రకారం గ్రామ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో దాదాపు 65 డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణానికి గాను ఈ నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. దీంతో ఎమ్మెల్యే ఆలకు సర్పంచ్ సక్కరి అంజనేయులుతో పాటు గ్రామస్థులు ఆనందం వ్యక్తపరిచారు. అంతేగాకుండా గ్రామంలో సోంత స్థలాలలో కట్టుకోవడానికి 20ఇళ్ళను మంజూరు చేస్తానని కూడ ఎమ్మెల్యే ఆల హామి ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు.

### చాలా సంతోషంగా ఉంది : సర్పంచ్ సక్కరి అంజనేయులు



వెంకటాయపల్లికి డబుల్‌బెడ్‌రూంల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉంది. దీంతో డబుల్‌బెడ్‌రూంల విషయంలో గ్రామస్థుల కల నెరవేరనుంది. అంతేగాకుండా గ్రామంలో సోంత స్థలాలలో కట్టుకోవడానికి 20ఇళ్ళ మంజూరుకు ఎమ్మెల్యే హామి ఇవ్వడం ఎంతో అభినందనాయమన్నారు. ఈ విషయంలో ఎమ్మెలే య్ర గ్రామస్థుల పాలిట ఆపద్భాందవుడిగా నిలిచారు. దీంతో గ్రామస్థుల తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు.


# ముందరి తండాలో ఘనంగా సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి

- హాజరైన ఎంపీపీ మేఘారెడ్డి, గిరిజన ప్రజా ప్రతినిధులు, యువకులు



గిరిజన ప్రజా ప్రతినిధులతో ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముందరి తాండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఐ.సత్యా రెడ్డి, గిరిజన ప్రజా ప్రతినిధులు, జల్లాఘణపురం ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచ్ పీనా నాయక్ తో పాటు వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ తదితరులు హాజరై సేవా లాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. జిల్లాలోనే మొట మొదటి సారిగా సేవాలాల్ మహారాజ్ గుడిని ముందరి తాండాలో నిర్మించడం జరిగిందని బుధవారం ఉత్సవాలను జరుపుకునేందుకు మేఘారెడ్డి రూ.50వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని సర్పంచ్ జయంతి శకర్ నాయక్ తెలిపారు. గిరిజన మహిళలు, ఉద్యోగస్తులు, యువతీ యువకులు పెద్దఎత్తున హాజరై గిరిజన జాతి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. రాజీకాయాలకు అతీతంగా జాతిని గౌరవించుకోవడం శుభపరిణామం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోచీకురుచెట్టు తాండా సర్పంచ్ రాధా కృష్ణ, కోతులకుంట తాండా సర్పంచ్ శ్రీను, మామిడిమాడ సర్పంచ్ తదితరులు ఉన్నారు.



ముందరి తండాలో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ మేఘారెడ్డి

## కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

**టి(బి)ఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న డిసిస అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

**లింగాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** అధికారం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలపై టి (బి) ఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడితే సహించేది లేదని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిస పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎస్ఐ శ్రీనివాస్‌తో మాట్లాడారు. మంగళవారం రాత్రి కాంగ్రెస్ కార్యకర్తలపై స్థానిక సర్పంచ్, అతని అనుచరులు చెప్పుతో కొట్టడం జరిగిందని దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై శ్రీనివాస్‌ను కోరారు. అనంతరం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగాలకు చెందిన శివస్వాముల కోరిక మేరకు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ బుధవారం శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాగా బొద్రాయి కూడలలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, సర్పంచ్ కోనేటి తిరుపతయ్యలతో పాటు శివస్వాములు అన్నదాత శ్రీనివాస్ రాథోడ్ ఫొటోతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయగా కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఫ్లెక్సీలోని శ్రీనివాస్ రాథోడ్ ఫొటోను తొలగించమని స్వాములకు చెప్పిన తొలగించకపోవడంతో మంగళవారం రాత్రి ఫ్లెక్సీలోని శ్రీనివాస్ రాథోడ్ ఫొటోను తొలగించే ప్రయత్నాన్ని బిఆర్ఎస్ నాయకులు అడ్డుకుని దాడులకు పాల్పడినట్లు తెలపారు. కాంగ్రెస్ వర్గాన్ని అయోమయానికి గురిచేస్తూ రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం తప్పని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దాడులకు పాల్పడిన వారే తిరిగి కాంగ్రెస్ నాయకులపై కేసులను పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. పక్షపాతంగా విధులు నిర్వహించాల్సిన స్థానిక ఎస్సై శ్రీనివాస్ ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని లేనట్లయితే ప్రజాస్వామిక పద్ధతలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, ఎంపిపి లింగమ్మ, వైస్ ఎంపిపి నారాయణగౌడ్, శ్రీనివాస్ రాథోడ్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ కొండల్‌రావు, పూజారి వెంకటయ్య, మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, టౌన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు మల్లయ్య, శ్రీశైలం ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సైతో మాట్లాడుతున్న డా. చిక్కుడు వంశీకృష్ణ

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

**తెల్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్నారం గ్రామంలో కొలువైన శ్రీ గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద బుధవారం స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అశేష జన వాహిని మధ్య గురుస్వామి నిరంజన్ ఆధ్వరనయంలో కళ్యాణ ఉత్సవం అనంతరం అబ్బురపరిచే విధంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓంకార ఆచల పీఠాధిపతులు శ్రీరామదుగు గురుబ్రహ్మేంద్రస్వామి హాజరై భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటి అధ్యక్షులు అవంచ మురళీధరాచార్యులు ఒరసు నిరంజన్ రమేష్, ఆలయ పూజారి నిరంజన్ గురుస్వామి, అచల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు శ్రీకాలే జగన్నాథం, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పేరుతో మట్టిని తరలించడం సరైనది కాదు

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిలో మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి పాత్ర ఎంతైన ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. వనపర్తి అభివృద్ధి పనులకు ఆయన ఏనాడు ఆటంకం కలిగించలేదని, వనపర్తి జిల్లా ఏర్పాటు కోసం, జిలాలో పీజీ నుండి అనేక విద్యా సంస్థల స్థాపనలో చిన్నారెడ్డి కృషి ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి చిన్నారెడ్డి అభివృద్ధి పనులకు అడ్డుకుంటున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఏరోజైనా చిన్నారెడ్డి ని ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త అయిన పనులను అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. వనపర్తిలో అభివృద్ధి పనులని చెప్పి పేద జర్నలిస్టుల ఇండ్ల స్థలాలనుచెప్పి జిల్లా కేంద్రంలో ప్రజలందరికి తలమానికమైన పీర్లగుట్ట నుండి మట్టి తరలించడం సరి కాదని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులందరికి ఆమోదయోగ్యమైన మంచి స్థలం కేటాయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార జిల్లా అధ్యక్షులు యాదయ్య, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, వనపర్తి సేవాదళ్‌అధ్యక్షులు జాన్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యాక్షులు ఇర్షద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

## డిగ్రీ కళాశాలకు బిప్లస్ గ్రేడ్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఈ నెల 8,9 తేదీల్లో న్యాక్ బృందం కళాశాలను సందర్శించి కళాశాలలో 7 అంశాలను విద్య, మౌళిక సదుపాయాలు మరియు విద్యార్థుల అభివృద్ధికి మొదలుగు అంశాలను పరిశీలించి కళాశాలకు బి ప్లస్ గ్రేడ్‌ను ఇచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదనశర్మ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ రూసా నిధులకు రూ.2కోట్లకు అర్హత సాధించిందని, మంచి గ్రేడ్ రావడం వల్ల కళాశాల అన్ని అంశాల్లో అభివృద్ధి సాధించి విద్యార్థులకు మంచి మెరుగైన మంచి విద్యను అందించడానికి వీలవుతుందన్నారు. కళాశాల కమిషనరేట్ కమిషనర్ నవీన్ మిట్టల్, డాక్టర్ డీఎస్ ఆర్ రాజేందర్‌సింగ్, యాదగిరి, తిరువెంగళచారి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ కల్పనలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా 2వ వార్డు కౌన్సిలర్ రాములు యాదవ్ పెళ్లి రోజు వేడుకలు

**కొత్తకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ హోటల్ రాములు యాదవ్ సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలను పట్టణంలోని కౌన్సిలర్లు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుకున్నారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ దంపతులకు శాలువా, పూలమాలలు ఇచ్చి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సర్పంచ్ ఎద్దుల నగేష్, లింగేశ్వర్, ప్రేమ దానం, మన్యం యాదవ్, బాలయ్యనాయుడు, ఆటో రాములు, హమాలీయాదయ్య, మున్సిపల్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మాజీ వార్డు సభ్యునికి ఘన నివాళి



**జడ్చర్ల, ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** జడ్చర్ల మాజీ పంచాయతీ వార్డు సభ్యుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నడిమింటి రవి ఆకస్మిక మృతికి ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిమింటి రవి మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఇలాంటి సీనియర్ నాయకున్ని కోల్పోవడం విచారకరమన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోరెపల్లి రవి, జాతీయ రజక సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జడ్చర్ల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు నడిమింటి రమేష్ (రవి) మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నేడు జడ్చర్లలోని వారి గృహానికి చేరుకుని రవి పార్థీవదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్



**అలంపూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల పరిధిలోని ఉత్తనూర్ గ్రామానికి చెందిన ఆర్. కిశోర్ సైనికుడు దగ్గుపాటి తిరుమల్ నిన్న రాత్రి యాక్సిడెంట్ కావడంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించారు. అలాగే అలంపూర్ మండలం ఉట్కూర్ గ్రామ సర్పంచ్ అయ్యస్వామి ప్రమాదం కావడంతో కర్నూల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సర్పంచ్ తండ్రి జీవన్న అనారోగ్యంతో కర్నూల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వీరి వెంట ఉట్కూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, యాపదిన్నె సర్పంచ్ సెంట్, విష్ణు, ఆనంద్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.